


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



గురువారం 27 మార్చి 2025 6 పేజీలు


## 'మానవతా సదన్' చిన్నారులు

# ఉన్నత స్థానాలకు ఎదగాలి

### - ఆకాంక్షించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

డిచ్పల్లిలోని మానవతా సదన్ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. డిచ్పల్లి టోల్ వే (అథాంగ్) ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సుమారు 45 లక్షల రూపాయలను వెచ్చిస్తూ మానవతా సదన్ లో నూతనంగా వివిధ సదుపాయాలను సమకూర్చడం జరిగింది. స్టడీ రూమ్, రెండు టాయిలెట్లు, ఫ్రిడ్జ్, భారీ స్క్రీన్ తో కూడిన టెలివిజన్, సదన్ ఆవరణలో ఆర్.సి.సి సిట్టింగ్ బెంచీలు, వంట పాత్రలు, ఇతర





సామాగ్రిని సదన్ కు వితరణ చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం మానవతా సదన్ ను సందర్శించి, నూతన నిర్మాణాలు, వస్తువులకు లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. సదన్ లోని కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ, ప్లే గ్రౌండ్, లైబ్రరీ తదితర వాటిని కలెక్టర్ సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. సదన్ కు చెందిన బాలికలు ఎంతో అందంగా కుండలపై, గాజు సీసాలపై రూపొందించిన కళాకృతులను, ఆకట్టుకునే రీతిలో చిత్రించిన పెయింటింగ్ లను పరిశీలించి అభినం దించారు. సదన్ నిర్వహణ(మిగతా 2లో)

# జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ రైడ్స్

- 69 రైడ్స్, 16 కేసులు నమోదు...
- ఇతర డాక్యుమెంట్స్ ను స్వాధీన పరుచుకున్న పోలీసులు
- అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి కేంద్రాలపై పోలీసుల దాడులు
- ముమ్మర తనిఖీలుచేసి విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం
- అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీల ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కేసులు నమోదు
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.జిల్లా వ్యాప్తంగా బుధవారం పోలీసులు ఆకస్మికంగా అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి కేంద్రాలపై దాడులు చేశారు .ముమ్మర తనిఖీలుచేసి విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పి తెలిపిన ప్రకారం జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు, మోసపూరిత మాటల ద్వారా మరికొందరు వ్యాపారులు అమాయక ప్రజలను చూసి ఆర్థిక సహాయం చేస్తామని (మిగతా 2లో)





## ఆస్తి పన్ను బకాయిల చెల్లింపుల కోసం

# వన్ టైం సెటిల్మెంట్

### - ఒకే విడతలో చెల్లిస్తే 90 శాతం బకాయి వడ్డీ మాఫీ వర్తింపు

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆస్తి పన్ను బకాయిల చెల్లింపులపై రాయితీ సదుపాయాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ ను అమలు చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఆస్తి పన్ను బకాయి ఉన్న వారు నిర్ణీత గడువు లోపు ఒకే విడతలో బకాయిలు చెల్లిస్తే, 90 శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుందని అన్నారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు జిల్లాలోని బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రమే వన్ టైం సెటిల్మెంట్ ను ప్రభుత్వం అమలు చేయగా, ప్రజల నుండి వచ్చిన అభ్యర్థన మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తరాలు జారీ చేసిందని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు ఏక కాలంలో, ఒకే విడత కింద చెల్లిస్తే 90శాతం వడ్డీ



మాఫీ వర్తిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆస్తి పన్ను బకాయి పడిన వారు ఈ నెల 31వ తేదీ లోపు చెల్లించి వడ్డీ రాయితీ వడ్డీ రాయితీ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ది పొందాలని హితవు పలికారు. గడువులోపు వన్ టైం సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన వారికే ఈ అవకాశం వర్తిస్తుందని అన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి (మిగతా 2లో)

# పుట్టెడు దుఃఖంలో పరీక్ష రాసిన విద్యార్థిని

**సూర్య- బిక్కనూర్**



తన తండ్రి మృతి చెందిన దుఃఖాన్ని భరిస్తూ పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థినిని చూసి పలువురు కంటతడి పెట్టారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన సత్యం అనే వ్యక్తి మండల కేంద్రంలో గత 15 సంవత్సరాలుగా పలు దిన పత్రికలలో పనిచేస్తూ బుధవారం తెల్లవారుజాము గుండెపోటుతో మృతిచెందగా అతని పెద్ద కుమార్తె కీర్తన మండలంలోని జంగంపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పాఠశాలలో పదవ తరగతి చదువుతు బుధవారం జరిగిన గణిత పరీక్షకు కన్న తండ్రి చనిపోయిన బాధను దిగమింగి హాజరైంది. విషయం తెలుసుకున్న తోటి తోటి విద్యార్థులు ఓదార్చారు. పరీక్ష పూర్తయిన తర్వాత విద్యార్థినితోపాటు తోటి విద్యార్థులు కంటతడి పెట్టడం పలువురిని దిగ్భ్రాంతిని గురిచేసింది.

## టీజీవో ఉద్యోగుల

# సేవలు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**

తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చెప్పారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో టీజీవో డైరీని ఆయన (మిగతా 2లో)



# 'మానవతా సదన్' చిన్నారులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

తీరుతెన్నుల గురించి ఎంతో ఆసక్తితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనాధ బాలలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు వీలుగా ఇదివరకు జిల్లాలో కలెక్టర్ గా కొనసాగిన ప్రస్తుత రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా తన హయాంలో 2016లో నెలకొల్పిన మానవతా సదన్ రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. సదన్ లోని బాలలను సిబ్బంది తమ సొంత బిడ్డలుగా చూసుకుంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతుండడం వల్ల అనేకమంది ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను, జిల్లా యంత్రాంగం తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఐ.ఏ.ఎస్, ఐ.పీ.ఎస్ లుగా కూడా రాణించాలని కలెక్టర్



ఆకాంక్షించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణ, అంకిత భావం, ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. తాము అనాథలం, తమకు తల్లితండ్రులు లేరు అనే భావన పిల్లల దరి చేరకుండా వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమకూర్చేందుకు జిల్లా యంత్రాంగం చొరవ చూపుతోందని, ఈ దిశగా డిచ్పల్లి టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా ముందుకు వచ్చి తోడ్పాటును అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరినప్పుడే మానవతా సదన్ ఆశయాలు, లక్ష్యాలు పూర్తి స్థాయిలో నెరవేరినట్లు అవుతాయని అన్నారు. అన్ని రంగాల్లో సత్తా చాటుతూ, ఇతరులకు ఆదర్శంగా నిలువాలని సూచించారు. సదన్ నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సదన్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మానవతా సదన్ లైజనింగ్ ఇంచార్జ్ సుధాకర్, కేర్ టేకర్ రమేష్, టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్, రిషా, రోడ్ సేఫ్టీ విభాగం అధికారి హర్ష, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## పోయినది

నేను వై సాగర్ నివాసము ఎల్లమ్మ గుట్ట నిజామాబాద్. పని నిమిత్తము లింకు డాక్యుమెంట్ తీసుకొని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండ గా పోయినది. ఈ లింక్ డాక్యు మెంట్ నెంబర్ 7593 సంవత్సరము 2009కి సంబంధించి నది ఎవరి కైనా లభించినచో ఈ కింది నెంబర్ కు తెలుపగలరు
8328264609

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిం దిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైము లతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ రైడ్స్

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలలో వడ్డీ వ్యాపారం చేస్తున్న రని అనుమానం/ సమాచారం ఉన్న వ్యాపారులందరిపై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు చేయడం జరిగింది. తనిఖీలలో పట్టుబడ్డ ఆధారాలను పరిగణలోకి తీసుకొని ఇలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 69 రైడ్స్ చేయగా 16 కేసులు నమోదు వారి వద్ద నుండి విలువైన డాక్యుమెంట్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక ఎంతోమంది బాధితులు కుటుంబ సమేతంగా ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాలనే ఉద్దేశంతోనే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మోసపూరిత వ్యాపారులపై దాడులు చేయడం జరిగింది అని ఎస్పి రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లాలో ఇంకా ఎవరైనాఇలాంటివట్ల వ్యతిరేక చర్యలు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.

## తెలంగాణ ఇన్నోవేషన్ ఇన్స్టిట్యూట్ గా ఆర్కే డిగ్రీ %౮% పిజి కాలేజ్ ఆర్కే గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి

సూర్య కామారెడ్డి టౌన్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ప్రెన్యూరిషిప్ అంశాలతో ఇంటింటా ఇన్నోవేటర్ ధ్యేయంగా ఏర్పడిన టిజిఐసి( తెలంగాణ ఇన్నోవేషన్ సెల్), ప్రతి జిల్లాకు ఒక హోస్ట్ ఇన్స్టిట్యూట్ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా కామారెడ్డి లోని ప్రముఖ ఆర్కే డిగ్రీ %౮% పిజి కాలేజ్ ను హోస్ట్ ఇన్స్టిట్యూట్ గా గుర్తించారు. ఈ సందర్భంగా నేడు హైదరాబాద్ "టీ హబ్" లో ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో టీజీఐసి సీఈవో మిరాజ్ ఆర్కే గ్రూప్ సీఈవో డా. యం. జైపాల్ రెడ్డి కి అందించడం జరిగింది. కామారెడ్డి ప్రాంతంలోని ఇన్నోవేటర్స్ మరియు ఎంటర్ ప్రెన్యూర్స్ కి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ తరపున ఏర్పడిన టీజీఐసి, కామారెడ్డి ఆర్కే కాలేజ్ ని ఇన్నోవేషన్ సెంటర్గా ఏర్పాటు చేసినందుకు సిఈఓ జైపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశి, హర్షం వ్యక్తం చేసారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్రియేటివ్ గా ఆలోచన ఉన్నవాళ్లు ఆర్కే కళాశాలలో సంప్రదించాలని వాళ్ల వివరాలు టిజిఐసికి అందిస్తుందని, అందుకు ఆర్కే కాలేజ్ కి రావాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నేడు ఎంఒయూ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్కే సీఈవో డాక్టర్ యం.జైపాల్ రెడ్డి, చైర్మన్ భాస్కరరావు, డీన్ నవీన్ కుమార్, కో ఆర్డినేటర్ దత్తాత్రి, ప్రిన్సిపల్ గోవర్ధన్ రెడ్డి, టీపిఓ బాలు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఆస్తి పన్ను బకాయిల చెల్లింపుల కోసం వన్ టైం సెటిల్మెంట్

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ప్రజలను కోరారు. కాగా, వన్ టైం సెటిల్మెంట్ పథకం అమలులోకి రాకముందే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మార్చి 2025 వరకు వడ్డీ, జరిమానాలతో కలిపి మొత్తం ఆస్తి పన్ను బకాయిలను చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు, వారి భవిష్యత్తు చెల్లింపులలో రాయితీని సర్దుబాటు చేస్తారని కలెక్టర్ తెలిపారు.

## టీజీవో ఉద్యోగుల సేవలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ సంఘం తరపున చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విక్టర్, తెలంగాణ గెజిటెడ్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, సెక్రెటరీ సాయి రెడ్డి, సభ్యులు భూమయ్య, రాజలింగం, సంతోషి జ్యోతి తదితరులు ఉన్నారు.

## కోటగిరి మాలసంఘం అధ్యక్షుడిగా దండు భూమయ్య.

సూర్య- బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం కోట గిరి మండల మాల సంఘం అధ్యక్షుడిగా దండు భూమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆదేశాల మేరకు, బాన్స్వాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మిర్జాపురం సాయన్న ఆధ్వర్యంలో బుధవారం కోటగిరి మండల కేంద్రంలో మండల మాల సంఘం కమిటీను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు దండు భూమయ్య మాట్లాడుతూ మాల సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాల సంఘం వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ , బాన్సువాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మీర్జాపురం సాయన్నలకు, కోటగిరి మండల మాల సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షులు గా గైని శంకర్, దండు లాలు,ప్రధాన కార్యదర్శి పాల గంగారాం, సహాయ కార్యదర్శి గైని మారుతీ, శివ శంకర్, యువజన విభాగం అధ్యక్షులు బేగరి గంగాధర్, సోషల్ మీడియా అధ్యక్షులు సిద్దిని గారి సంజీవ్, కోశాధికారి మోరే జీవన్, సలహాదారులుగా గోపాల కృష్ణ, నీరడి సంతోష్, పులి లక్ష్మణ్,అవుల గంగారాంలతో పాటు,సభ్యులుగా నీరడి శ్యామ్ రావ్, నీరడి సందీప్, గైని చిన్న సాయిలు, బేగరి బాలరాజ్, గైని గంగారాంలను ఎన్నుకున్నారు.

## ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణాలను పరిశీలించిన డిపిఓ

సూర్య- బిక్కనూర్



మండలంలోని రామేశ్వర్ పల్లి, బిక్కనూర్ (బి) ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులను డిపిఓ పద్మజ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణంలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ కు సూచిం చారు. ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణం పూర్తయితే వైద్య సిబ్బందికి, గ్రామ స్తులకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆమె వెంట మం డల వైద్యాధికారి యెమేమో, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ ఆరోగ్య సిబ్బంది ఉన్నారు .

## ధాన్యం సేకరణ పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

రైతుల ప్రయోజనార్థం జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ 08462-220183 నెంబర్ కు సంప్రదించి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని సూచించారు. ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కంట్రోల్ రూమ్ పని చేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రైతులకు హితవు పలికారు. కాగా, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 180042500333 / 1967 లను కూడా సంప్రదించవచ్చని సూచించారు.

## ప్రభుస్వామి ఆలయం వద్ద ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన


సూర్య,లింగంపేట్

లింగంపేట మండలంలోని అయ్యపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ప్రభుస్వామి ఆలయం వద్ద బుధవారం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శనను ప్రజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అయ్యపల్లి,శెట్పల్లి,పరుమళ్ల గ్రామాలతో పాటు ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు ఎడ్ల బండ్లను అలంకరించి ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదర్శించారు.తమను, పిల్లాపాపలను సల్లంగా చూడాలని దేవుని వేడుకున్నారు.ప్రభుస్వామి జాతర ఉత్సవాలు ఉదయం నుంచి రంగ రంగ వైభవంగా జరిగాయి. భక్తులతో ఆలయ ప్రాంగణం కిట కిట లాడింది. జాతర ఉత్సవాలకు లింగంపేట్ మండల ప్రజలతో పాటు ఇతర మండలాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ప్రభుస్వామి ఆలయానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఎడ్ల బండ్ల ప్రదర్శనలో ముదిరాజులకు, యాదవులక మధ్య సల్ప గొడవ వాతావరణం ఏర్పడడంతో విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ లింగంపేట్ పోలీస్ తో అయ్యపల్లి గ్రామానికి వెళ్లి ఎడ్ల బండ్ల ప్రదర్శనలో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా గ్రామస్తులను సముదాయించారు.

## డీఎస్పీని సన్మానించిన మాజీ జెడ్పిటిసి

### - ఉమ్మన్నగరి మనోహర్ రెడ్డి

సూర్య నాగిరెడ్డిపేట్



ఎల్లారెడ్డి డిఎస్పీగా ఇటీవలే నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస రావును బుధవారం నాగిరెడ్డిపేట్ మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఎల్లారెడ్డి లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన కోరారు.

# వివాహిత మహిళను వేధించి మరణానికి కారణమైన నిందుతులకు

## - 03 సం.ల జైలు శిక్ష తో పాటు 3000 /- జరిమానా విధింపు

### - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 05**

కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత మహిళా మరణానికి కారణమైన నిందుతులు 1. బొజ్జ చిన్న బాలయ్య తండ్రి కాశయ్య, వయసు 39 సంవత్స రాలు, కులము: ఎస్సీ, వృత్తి: వ్యవసాయము, పెద్ద మల్లారెడ్డి గ్రామం, బిక్నూర్ మండల 2. సింగిలి వంశీ తండ్రి రవి, వయసు 19 సం, కులము: ఎస్సీ, వృత్తి: లేబర్, పెద్ద మల్లారెడ్డి గ్రామం, బిక్నూర్ మండలం పైన వ్యక్తులపై మహిళా హత్య నేరము నిరూపణ అయినందున 03 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 3000/- జరిమానా విధించిన కామారెడ్డి గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి డా. సూర సుమలత తీర్పును వెలువరించడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, తెలిపారు .వివరాలు: ఫిర్యాదుదారుడు మడుగుల పరుశరాములు %ం/శీ% నర్సింలు అనే వ్యక్తి తన చెల్లి అయిన బొజ్జ దివ్య %�»/శీ% రమేష్ (మృతురాలు) పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన రమేష్ తో ప్రేమ వివాహం చేసుకున్నది. మా చెల్లి వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఆమె చిన్నమామ మరియు వేరే వ్యక్తి వేధిస్తున్నారని అవమానంతో మా చెల్లెను వేధించడంతో వారి వేధింపులు భరించలేక 10.07.2023 నాడు సాయంత్రం తన ఇంట్లో గల కిరోసిన్ తనపై పోసుకొని అగ్గిపెట్టతో నిప్పంటించుకొనగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ వెళ్ళగా హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్లేసరికి చనిపోయినది. మా చెల్లె మరణానికి కారణమైన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అప్పటి బిక్నూర్ ఎస్సై ఆనంద గౌడ్ కి ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ తిరుపతయ్య కోర్టులో చార్జ్ షీట్ వేయగా, ప్రస్తుత సిఐ సంపత్ కుమారు, %వా×% కోర్టు లైజనింగ్ ఆఫీసర్ మురళి, %జణూ% లు ప్రమోద్ రెడ్డి, రాజశేకర గౌడ్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపె ట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిమ్మ.దామోదర్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించగా గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి డా. సూర సుమలత నిందితునిపై బుధవారం రోజున తీర్పు ఇవ్వడం జరిగిందని, ఈ కేసులో బాగా పనిచేసిన పోలీసు అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో మహిళలను, అమ్మాయిలను, పిల్లలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

# ఆస్తి పన్ను చెలిస్తే 90 శాతం వడ్డీ రాయితీ

## - మున్సిపల్ కమిషనర్.

**సూర్య- మోపాల్**




ఆస్తి పన్ను వడ్డీ మాపి పై రాయితీ కల్పించాలని అసెంబ్లీలో నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే దాన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లా డారు. వడ్డీ రాయతి మాపి కల్పిస్తే పన్ను వసూళ్లు పెరగడమే కాకుండా కార్పొరేషన్ ఆదాయం పెరగడంతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావన తీసుక వచ్చారు. దానన్ పాల్, వాక్యాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. వడ్డి మీద రాయతి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోని ఈ నెల 25న రాత్రి ఒక జీవో విడుదల చేసింది. ప్రభుత్వ ఆదేశాలమేరకు బల్దియా అవకాశం కల్పించింది. మార్చ్ 31వరకు,90శాతం వడ్డి మాపి పై రాయతి కల్పిస్తు న్నట్లు కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.2023-24 ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డి మాపి వడ్డీలో కేవలం 10శాతంతో బకాయిలు చెల్లించే అవకాశం కల్పించింది.ప్రజలు అవకాశాన్ని సద్విన యోగం చేసుకోవాలని, సకాలంలో పన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించచాలని కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ కోరారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన సి సి రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పది లక్షల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్డు పనులను నాణ్యతగా చేయాలన్నారు రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గారి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. మండలంలోని గ్రామాల్లో ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతగా త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ, సీనియర్ నాయకులు లక్ష్మయ్య సార్,డాక్టర్ నారాయణ, మాజీ సర్పంచ్ మంద బలరాం, జగన్, గఫూర్, రవి, సాయిలు, అంజయ్య, విట్టల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతూ

**సూర్యం నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" స్వయం ఉపాధి పథకాలకు నిజామాబాద్ జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి / యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులని ఈ పథకం ద్వారా గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు ఋణం అందించడం జరుగుతుందన్నారు. వ్యవసా యేతర పథకాలకు 21-55 ఏళ్ళ వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకాల కు 21-60 ఏళ్ళ వయసు ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయము రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలు వారు అర్హులని బ్యాంక్ సమ్మతి తప్పనిసరిగా కావలని అన్నారు. దరఖా స్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విధ్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను తప్పనిసరిగా జత చేయవలెను. ప్రభుత్వం నిర్ణయించిన ఏదో ఒక అంశాలలో ఎన్నుకొని స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసుకోవలెను. %వాదీవీమీ% లో పూర్తి చేసిన ధరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విధ్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ లకు మరియు మున్సిపల్ కమీషనర్ల కార్యాలయములో అందజేయాలన్నారు. ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాలకు చందిన నిరుద్యోగ యువతి యువకులు ఏప్రిల్ 5వ తేదీలోగా https://tgobmms.cgg.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కొత్తపల్లి లో పశు వైద్య శిబిరం


**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహి ంచారు. సందర్భ ంగా పశు వులకు వ్యాధు లను బట్టి ఇంజక్షన్ ను చేశారు. పశువులకు ఏదైనా వ్యాధులు వచ్చినట్లయితే తమకు సమాచారం అందించాలని డాక్టర్ సంతోష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి, వైస్ చైర్మన్ నర్సారెడ్డి, డైరెక్టర్ నరేందర్, గంగాధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెండు లక్షల రూపాయల భీమ చెక్కు పంపిణి

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం సాహెబ్ పేట్ గ్రామా నికి చెందిన పిప్పరా చిన్న ముత్తెమ్మ వేల్పూర్ ఎస్బిఐ లోని ఖాతాను కలిగి ఉండి పీఎం జె జె బి వై ఇన్సూరెన్స్ కలిగి ఉండ డంతో ఆమె అనారోగ్యంతో మరణించిన దృష్ట్యా ఇన్సూరెన్స్ చెక్కును ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సహకారంతో వారి కోడలు శృతి కి రెండు లక్షల రూపాయల చెక్కును ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శివకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా శృతి మాట్లాడుతూ మా అత్తగారు చనిపోయిన విషయాన్ని సిఎఫ్ఎల్ కౌన్సిలర్ తెలుసుకొని బ్యాంకు మేనేజర్ వివరించగా మేనేజర్ శివకాంత్ సహకారంతో క్లైమ్ మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ అక్షరాస్యత కౌన్సిలర్ సుధాకర్ ,వినోద్ కుమార్ నరేందర్, సిసి ప్రవీణ్, వివో అధ్యక్షురాలు పద్మ, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో జర్నలిస్టు మృతి

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో బుధవారం విషాదం చోటుచే సుకుంది. మండల కేంద్రంలో ఓ దినపత్రికలో విలేఖరిగా పనిచేస్తున్న సత్యం(42) అనే వ్యక్తి గుండెపో టుతో మృతి చెందాడు. మృతుడు మెదక్ జిల్లా నిజాం పేట మండలంలోని కాత్రాయల గ్రామం నుండి తన అత్తగారు ఊరు అయిన బిక్కనూ రులో గత 18 సంవత్సరాలుగా ఉంటూ విలేఖరిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం తెల్లవారుజామున చాతిలో నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలగా వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య మంజుల ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. జర్నలిస్టు సత్యం మృతి పట్ల మండల జర్నలిస్టులు గజవాడ నాగరాజు, గౌరీశెట్టి రవి కుమార్, జంగం బాలప్రకాష్,నక్క మహేష్, దండు అనిల్ కుమార్,సాప శ్యాంసుందర్, షేర్ల పరశురాం గౌడ్ తోపాటు మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబం కావడంతో మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జర్నలిస్టు సంఘ నాయకులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఉచిత ధ్యాన జ్ఞాన కార్యక్రమం


**సూర్య -బాన్సువాడ**



బాన్సువాడ పట్టణంలోని సరస్వతీ మందిరం ఆవరణలో కళ్యాణ మండపంలో ఈ నెల 27 గురువారం ఉచిత ధ్యాన, జ్ఞాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పిరమిడ్ సేవాదళ్ ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమం సర్వాత్మ పిరమిడ్ ధ్యాన బృందం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా బ్రహ్మరుషి తటవర్తి వీర రాఘవరావు భీమవరం నుంచి విచ్చేస్తున్నారన్నారు. ఆత్మజ్ఞాన, ధ్యానం కార్యక్రమం నిర్వహించబ డునని, ఈ కార్యక్రమంలో వ్యక్తగా రాఘవరావు పాల్గొంటా రన్నారు. కార్యక్రమంలో ప్రజలందఅందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నన్ను ఎన్ కౌంటర్ చేయండి - యువకుడి సెల్ఫీ వీడియో

**సూర్య - మోపాల్**



తనను నిత్యం వేధించే బదులు ఒకే సారి ఎన్ కౌంటర్ చేయాలని ఓ వ్యక్తి సోషల్ మీడియోలో పోస్ట్ చేసిన వీడియో కల కలం రేపుతుంది. నిజామాబాద్ నగరానికి చెందిన షేక్ రసూల్ ఈ మేరకు పోస్ట్ చేసాడు. రసూల్ గతంలో అప్పటి మేయర్ దండు నీతూ కిరణ్ భర్త శేఖర్ పై దాడి చేసాడు. తన భూమి కబ్జా చేయడంతో దాడి చేసానని అయన అప్పట్లో పెర్కొన్నాడు. అయితే అ కేసులో అరెస్ట్ అయినా రసూల్ రెండు నెలల క్రితం కండీషన్ బెయిల్ పై బయటకు వచ్చాడు.

# లింగంపేట తై బజార్ వేలం 6 లక్షల 75 వేలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట గ్రామపం చాయతీ తై బజార్ వేలం 6 లక్షల 75 వేల రూపా యలు పలికిందని పంచా య తీ ఈవో శ్రవణ్ కుమార్ తెలిపా రు. బుధవారం గ్రామపంచా యతీ భవనంలో మండల అభివృద్ధి అధి కారి నరేష్ అధ్యక్షతనలో ఉదయం 11 గంటలకు తై బజార్ వేలం వేయడం జరిగిందన ఆయన పేర్కొన్నారు.ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ముజీబుద్దిన్ 6 లక్షల 75 వేల రూపాయలకు వేలంలో తై బజార్ ను దక్కించుకున్నా రు.ఇట్టి కార్యక్రమంలో జీపీ సిబ్బంది బట్టు సాయిలు, మునీర్,ఆజాం,నాగరాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ధన్ పాల్ వ్యాఖ్యలకు - స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం

**-ఆస్తిపన్ను వడ్డీ పై రాయితీ 90% కల్పించాలని చేసిన సూచనకు మరుసటి రోజే స్పందించి జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**- ఎట్టకేలకు ఆస్తి పన్నుపై వెసులుబాటు... - 90% వడ్డీ మాఫీ పై రాయితీ ఇస్తామంటూ బల్దియా ప్రకటన విడుదల**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యల పై 24 తారీఖున అసెంబ్లీ సమావేశాలలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారిలి మాట్లాడిన ఆస్తి పన్ను బకాయిల పై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ OTS (వన్ టైం సెటిల్మె ంట్) ద్వారా ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ కల్పిస్తూ, ఇచ్చిన వెసులుబాటు తెలంగా ణలో ఉన్న 13 మునిసిపల్ కార్పొరేషన్లకు కూడా ఇలాంటి వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేసారు. దీని ద్వారా మున్సిపాల్ కార్పొరేషన్ల ఆదాయాన్ని పెంచుకోవచ్చు అని సూచించిన డిమాండ్ కు రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ మునిసి పల్ కార్పొరేషన్లకు వన్ టైం సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను బకాయిల పై 90% వడ్డీ మీద రాయితీ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని 25 తారీఖున రాత్రి ఒక జీఓ విడుదల చేసింది.ఇందూర్



మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్ దిలీప్ కుమార్ రాష్ట్ర ఉత్తర్వుల మేరకు 31 తారీకు లోపు కట్టే వారికీ ఆస్తి పన్ను వడ్డీ పై 90% వడ్డీ రాయితీ ఉంటుందని ప్రకట న విడుదల చేసారు.రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరే షన్ల ప్రజలందరు ఎదురుకుంటున్న సమస్యను అసెంబ్లీలో ప్రస్తా వించి సమస్య పరిష్కారం అయ్యేల గళం వినిపిం చిన ఎమ్మెల్యే గారి పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## ఎల్లాడి మండల కేంద్రంలో భువన నిర్మాణ కార్మికుల సమావేశం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నీ భవన నిర్మాణ కార్మిక భవనంలో బుధవారం భవన నిర్మాణ కార్మికులతో సమావే శం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక శాఖ అధ్యక్షుడు మర్లు సాయి బాబా మాట్లాడుతూ కార్మికుల కొరకు. అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం. వెల్ఫర్ బోర్డ్ ద్వారాసంక్షేమ, పథకాలు .12. రంగాల.కార్మికులు ప్రతి ఒక్కరు కార్మిక లేబర్ కార్డు తీసుకోవాలి. తీసుకుంటేనే. లబ్ది చేకూరిదని నిజమైన 12 రంగాల కార్మికులకు. వివాహం బహుమతి పథకం, ప్రసూతి వైద్య సహజ పథకం, సహజ మరణం,ప్రమాద మరణం,కొరకు. దరఖాస్తు పామ్ లు. అందుబాటులో ఉన్నాయి. ఈ నెలవారి సమావేశంలో.. ఎల్లారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుండి నిజమైన కార్మికులు అందరూ వచ్చి కార్మిక లేబర్ కార్డులు లేని వాళ్ళు. వచ్చి. కార్మిక లేబర్ కార్డు ఆన్లైన్ చేసుకోవాలనీ తెలిపారు స్థానిక.లేబర్అధికారులు నిజమైన కార్మికులకు అవగాహన సధస్సు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు కార్మిక సంక్షేమ పథకాలు అందేటట్టు చూడాలి అని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక. వాల్ పోస్టర్. మున్సిపాలిటీ అయితే. మున్సిపల్ ఆఫీస్ ఆఫీసులో. అతికించాలి. గ్రామాలు అయితే. గ్రామపం చాయతీ. మండల ఆఫీస్ లో అతికించాలి. అప్పుడే నిజమైన కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతాయని. అన్నారు. అధికారులు మధ్యవర్తులు కుమ్మక్కై. బోకస్ పేపర్ కార్డులు చేసి.లబ్ది కాని లబ్ది కురుస్తున్న అధికా రులు మధ్యవర్తులు చేతులు మారుతున్నాయని అధికారులు పై మధ్యవర్తుల పై ప్రభుత్వం విచారణ చేయాలని నిజమైన భవన నిర్మాణ కార్మికుల పక్షాన.డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ క్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి మండల కమిటీ అధ్యక్షులు. మర్లు సాయి బాబు. ఎల్లారెడ్డి మండల కోశాధికారి దుర్గా సింగ్ లక్ష్మణ్. ఎల్లారెడ్డి మండల సలదారులు. శ్రీను. తదితరులు పాల్గొన్నారు

## వేల్పూర్ లో బజార్ వేలం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నందు తైబజార్ వేలం నిర్వహించినట్లు ప్రత్యేక అధికారి సాయిలు తెలిపారు రోజువారి సంత వేలం నిర్వహి ంచిన దృష్ట్యా తై బజార్ నిర్వహించగా రెండు లక్షల రూపాయలకు వేలంపాట పూర్తయినట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కారోబార్ సిబ్బంది పాల్గొన్నారు

## రేషన్ కార్డు ఉన్న వారు కెవైసీ, పూర్తి చేయాలి

**సూర్య - మోపాల్**



కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డ్, మరియు రేషన్ కార్డు,మరియు బీపీఎల్ కార్డు అత్యవరం చేశాయి. ఇప్పటికి మీ ఈకేవైసీ పూర్తాయి ఉంటే ప్రభుత్వం నుంచి మీకు ఈ పతకాలు ప్రయోజనాలు అందడం సులభం అవుతుంది. ఇప్పటి వరకు ఈ కేవైసీ పూర్తి చేయకపోతే ఇకపై ప్రభుత్వం అందించే రేషన్ ఆగిపోవచ్చు, తాజాగా ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్నవాళ్ళకి ఒక ముఖ్యమైన అలర్ట్ ప్రకటించింది. ఇప్పటి వరకు మీరు రేషన్ కార్డు సంబందించిన ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయక పోతే వెంటనే పూర్తి చేయాలి.లేకపోతే ఏప్రిల్ నుండి రేషన్ ప్రయోజనాలు ఆగిపోతాయి.

## సిసి రోడ్డు పనులు పరిశీలించిన పంచాయతీరాజ్ డిఈఈ ప్రభాకర్

**సూర్య- నిజాంసాగర్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి నిజాం సాగర్ ప్రాజెక్టు వైపు వెళ్లే రోడ్డు పై వేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ పరిశీలించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యతగా చేయాలన్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూసుకోవాలని నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీడీవో గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, గాండ్ల రమేష్, రాము రాథోడ్, జమీల్, తదితరులు ఉన్నారు

## 15 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య రాజంపేట**



కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో ?15 లక్షల విలువైన సీసీ రోడ్డు పనుల ప్రారంభ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తహసీల్దార్ ను సన్మానించిన బిజెపి నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ నూతన తహసీల్దార్ సురేష్ ను బిజెపి అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. బుధవారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన ఆయనను భారతీయ జనతా పార్టీ నాయకులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు మహారాజుల మురళి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కాని దత్తు రాములు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆంధ్యాల ఉదేష్, బీజేవైఎం లింగంపేట మండల అధ్యక్షుడు రజనీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి దురుశెట్టి రవి,పట్టణ అధ్యక్షుడు నరేష్,బూత్ అధ్యక్షుడు భీమయ్య, గణేష్,దాసరి సాయిలు,నరేష్ నాయక్, భూమయ్య, పాల్గొన్నారు

## ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య మాక్లూర్**



మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు.ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి 4 లక్షల రూపాయలు మంజూరు చెపించినందుకు గాను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,దయాకర్ రావు,మాజీ సర్పంచ్ రాజు,చిన్న రాజేశ్వర్,రాము,సురేష్,ఓంకార్,తదితరులు పాల్గొన్నారు.

## మోతే లో బోదకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే గ్రామంలో డిఎంహెచ్ ఆదేశాల మేరకు రాత్రి 8 గంటల నుండి 11 గంటల వరకు ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే నిర్వహించడం జరిగిం దని వైద్యాధికారి శరత్చంద్ర తెలిపారు. గ్రామపంచాయతీలోనూ స్థానిక ఆసుపత్రిలోనూ మరియు ఇంటింటికి తిరిగి 231 మంది రక్తమును సేకరించడం జరిగింది అన్నారు. ఇట్టి కార్యక్రమం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పర్యవేక్షించగా సబ్ యూనిట్ ఆఫీసర్ సాయి, సిహెచ్ఓ నారాయణ, సూపర్వైజర్ తబిత, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఆరోగ్య కార్యకర్తలు షాహీన్, రాధిక, పద్మ, రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ గౌతమ్, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెన్సీ నోటు పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**సూర్య వేల్పూర్**



రామన్నపేట గ్రామం లోని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో అంబేద్కర్ విగ్ర హం వద్ద రాజ్యాం గం వర్గిల్లాలని ఆర్భిఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు జాంబవ చమార్ అన్నారు. వ్యక్తి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని 1935లో రిజర్వ్ బ్యాంక్ ఇండియా ప్రారంభించడం జరిగిందని దానికి అంబేద్కర్ గారు కృషి వల్లనే సాధ్యమైందని వారు అన్నారు. కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని తమ డిమాండ్లను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసయ్య, గంగాధర్, ప్రధాన సలహాదారులు బి సుదర్శన్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన పోచారం

**సూర్య - బాన్సువాడ**



బాన్సువాడ మండలం దేశాయిపేట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్య క్షులు అంబర్ సింగ్ మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్రవ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బుధవారం రాంపూర్ తండా లోని ఆయన స్వగృహానికి వెళ్లి అంబర్ సింగ్ పార్థివదేహంపైపూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ సందర్భంగా పోచారం అంబర్ సింగ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటిపర్యంతమయ్యారు. అంబర్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ధైర్యంగా ఉండాలన్నారు. అంతిమయాత్రలో పాల్గొని నివాళలర్పించారు. పోచారంతోపాటు, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**సూర్య రెంజల్**




వరి కోతలు ప్రారంభ మవుతున్న సందర్భంగా ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చాలని తీర్మానం చేపట్టినట్లు సింగల్ విండో చైర్మన్ మోహీనోద్దీన్ తెలిపారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో మహాజన సభను నిర్వహించారు. వరి కోతలు ప్రారంభమవుతున్న సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మద్దతు ధరను అందించాలని రైతులు కోరారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులు రెన్యువల్ లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు ప్రశాంత్, నారాయణ, ఖదీర్ పాషా, సాయిలు, సావిత్రి, ప్రతాప్, చంద్రకళ, కార్యదర్శి ఇంద్రసేన్, పాలకవర్గ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్విత హాస్పిటల్ పై కేసు నమోదు నిందితులుగా హాస్పటల్ యజమాన్యం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి పట్టణంలో గల సమన్విత హాస్పిటల్ నందు జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గురించి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కామారెడ్డి గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఆసుపత్రికి హెచ్చరికలు జారీ చేస్తున్న ప్పటికీ ఆసుపత్రిలో అక్రమ కార్యక లాపాలు నిర్వహించడం ఆగలేదు మరియు ఇట్టి ఆసుపత్రిలో చాలా కాలం నుండి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు విరివిగా జరుగుతున్నది అలాగే గర్భ విచ్చితి ప్రక్రియలు కూడా నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన జిల్లా వైద్య శాఖ అధికారులు ఎన్నోసార్లు నోటీసులు జారీ చేయడం జరిగింది.గతంలో కూడా ఇదే ఆసుపత్రి యాజమాన్యం కౌసల్య హాస్పిటల్ పేరుతో అక్రమ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు గర్భవిచ్చితి ప్రక్రియలు స్కానింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినందున డేకాయ్ అపరేష చేపట్టి కౌసల్య హాస్పిటల్ ను సీజ్ చేయడం జరిగింది అయినప్పటికీ ఈ ఆసుపత్రి యాజమాన్యం తమ తీరు మార్చుకోకుండా అక్రమ సంపాదన మార్గం కు అలవాటు పడి ఇదే యాజమాన్యం కొత్తగా సమన్విత హాస్పిటల్ పేరుతో మరొక కొత్త ఆసుపత్రి ప్రారంభించింది ఇట్టి ఆసుపత్రిలో యదేచ్ఛగా స్కానింగులు చేస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ గర్భవిచ్చితి ప్రక్రియలు అబార్షన్లు చేస్తున్నారు.

అలాగే జూలై 2024 సంవత్సరంలో ఈ ఆసుపత్రి యాజమాన్యం ఒక ఆడ శిశు విక్రయం కేసులో కూడా పాలు పంచుకోవడం జరిగింది ఇట్టి ఆసుపత్రి మేనేజ్ మెంట్ అయినటువంటి విట్టం నడిపి సిద్ధిరాములు మరియు డాక్టర్ విట్టం ప్రవీణ్ కుమార్ ఇట్టి శిశు విక్రయం కేసులో పాల్పంచుకున్నందున వీరిపైన ఎఫ్.ఐ.ఆర్ .నంబర్ 420 /2024 ప్రకారం కామారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం జరిగింది. ఐ. పి. సి సెక్షన్ 80, 81 మరియు పి. సి .పి .ఎన్ .డి .టి .యాక్ట్ (గర్భస్థ పిండ లింగ్ నిర్ధారణ పరీక్ష చట్టం )కింద చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది ఇట్టి ఆడ శిశు విక్రయం కేసులో ఆసుపత్రి యాజమాన్యం పాల్గొనందున ఈ సమాన్విత హాస్పిటల్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి సీజ్ చేయడం జరిగింది కానీ ఆసుపత్రి యాజమాన్యం నోటీసు ఇచ్చిన తర్వాత తగినంత సమయం ఇవ్వకుండా ఆసుపత్రి సీజ్ చేయడం అన్యాయం అని హైకోర్టులో వైద్య శాఖ పైన కేసు వేయడం జరిగింది హైకోర్టు వారు వైద్యశాఖ సీజు చేసిన తీరుకుగాను మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ స్టే ఆదేశాలు జారీ చేసింది మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు తగిన నిబంధనల ప్రకారం శోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇట్టి ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు గత ఆరు నెలల నుండి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ అక్రమ కార్యకలా పాలు నిర్వహిస్తున్న సమన్విత హాస్పిటల్ పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి అనేక రకాల ప్రక్రియలు చేపట్టడం జరిగింది. ఇదే క్రమంలో ఇట్టి హాస్పిటల్ యాజమాన్యం స్కానింగ్ మిషన్లు తీసుకుని గృహాలలో స్కానింగ్ చేయడానికి వెళు తున్న విషయాలు గుర్తించి గృహంలో ఉంచినటువంటి స్కానింగ్ మిషన్ ను మరియు వాహనం లో తీసుకునేళ్తున్న స్కానింగ్ మిషన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఇట్టి స్కానింగ్ మిషన్లను సీజ్ చేసి ఈ స్కానింగ్ మెషిన్లు నిర్వహిస్తున్నటువంటి సమన్విత హాస్పిటల్ యాజమాన్యం పైన కామారెడ్డి జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడం జరిగింది.ఈ విధంగా సమన్విత హాస్పిటల్ పైన పి.సి.పి.ఎన్. డీ.టి.చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడానికి జిల్లా వైద్య శాఖ నిర్విరామంగా శ్రమించి అనేక రకాల సాక్ష్యాలు సేకరించి కేసు ఫైలు చేయడం జరిగింది ఈ సమన్విత హాస్పిటల్ యాజమాన్యం జిల్లా వైద్య శాఖ పైన హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినందున ఆ రిట్ పిటిషన్ ను సవాలు చేస్తూ హైకోర్టులో వైద్య శాఖ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది గత ఆరు నెలల నుండి ఈ రిట్ పిటిషన్ పైన హైకోర్టులో విచారణ జరిగింది .వైద్యశాఖ తరపున జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు తగిన సాక్ష్యాలు కావలసిన డాక్యుమెంట్లు , ఆధారాలు సేకరించి పకడ్బందీగా కౌంటర్ ఆఫీడవిట్ హైకోర్టులో వేయడం జరిగింది హైకోర్టు వారు జిల్లా వైద్యశాఖ వారు సమర్పించిన సాక్షాధారాలు మరియు షో కాజ్ నోటీస్ డాక్యుమెంట్లు ,ఇతర ఆధారాలు తీసుకుని మరియు సమన్విత ఆసుపత్రిలో జరుగుతున్నటువంటి అక్రమ కార్యకలాపాలు చట్ట విరుద్ధమైన చర్యలు భ్రూణ హత్యలు, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు , ఆడ శిశు విక్రయం తదితర సంఘ టనల వివరాలను సాక్షాధారాలతో హైకోర్టులో సమర్పించడం జరిగింది. ఇట్టి సాక్షాధారాలు సేకరించడానికి వైద్య శాఖ అధికారులు ఆరు నెలల నుండి రాత్రింబవళ్లు శ్రమించి పకడ్బందీ చర్యలతో తగిన డాక్యుమెంట్లు హైకోర్టులో సమ ర్పించి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం వలన హైకోర్టు వారు నిజనిర్ధారణ చేసి మరియు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా చాలా కాలంగా చట్ట విరుద్ధమైన అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సమన్విత ఆసుపత్రి సర్వీసులు కొనసాగడానికి వీలులేదని మరియు ఈ ఆసుపత్రిలో ఎలాంటి వైద్య సేవలు మరియు చికిత్సలు నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ పరీక్షలు నిర్వహించడానికి వీలులేదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కామారెడ్డి వారు ఈరోజు సమన్విత ఆసుపత్రికి వెళ్లి హైకోర్టు ఆదేశాలను అమలు చేయడానికి తగిన ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది ఈ ప్రొసీడింగ్స్ పత్రాలను ఆసుపత్రి యాజమాన్యం తీసుకోవడానికి నిరాకరించడం జరిగింది కనుక ఇట్టి కోర్టు ఆదేశాలను మరియు ప్రొసీడింగ్ పత్రాలను సమన్విత ఆసుపత్రి భవనం ద్వారాలకు అతికించడం జరిగింది. కామారెడ్డి జిల్లా ప్రజలకు మరియు వైద్యరంగంలో ఉన్నటువంటి వారికి అందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున తెలియజేయునది ఏమనగా హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం ఇట్టి సమన్విత ఆసుపత్రి నందు ఎలాంటి సేవలు నిర్వహించడానికి వీలు లేదు కనుక ఈ సమన్విత ఆసుపత్రికి సేవల కోసం ప్రజలు వెళ్లకూడదు అని పత్రికాముఖంగా తెలియజేయుచున్నారు. మరియు ఇకముందు హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా సమన్విత ఆసుపత్రి వారు ఏవైనా కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించడం జరిగింది.

.కనుక కామారెడ్డి జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని అధికారులు కోరుచున్నారు. ఈ సమన్విత ఆసుపత్రి యాజమాన్యం లో ఒకరైన డా.ప్రవీణ్ కుమార్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి రాష్ట్ర సంచాలకుల కార్యాలయానికి సరెండర్ చేయగా అతిడిని క్రమశిక్షణ చర్యల పైన కొమరం భీం అసిఫాబాద్ కు బదిలీ చేయడం జరిగింది అని వైద్య శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తో పాటు సిబ్బంది చలపతి వేణు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షుని ఎన్నిక

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ, లైన్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన క్లబ్ అధ్యక్షులుగా పబ్బ సంజీవ్ ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పబ్బ సంజీవ్ క్లబ్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం నూతన అధ్యక్షుని ఎన్నికలు జరుగుతుంటాయని అన్నారు. నూతనంగా ఎన్నికైన వారు జూన్ నెల నుండి నూతన బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. నాపై అపారమైన నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడుకుంటూ ప్రజాసేవలో ముందు ఉంటానని తెలియజేశారు. ప్రజాసేవా కార్యక్రమంలో క్లబ్ సభ్యుల సహకారం ఎంతో అవసరమన్నారు. క్లబ్ ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి కానుంది అన్నారు. తన వంతు బాధ్యతగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు, క్లబ్ సభ్యుల సహకారంతో చేపట్టనున్నట్లు చెప్పారు. మిగతా క్లబ్ కార్యవర్గ కమిటీ సభ్యుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రధాన కార్యదర్శిగా కుదురుపాక ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా నిమ్మ రాజన్న, ఉపాధ్యక్షులుగా ఎలాల భూమరెడ్డి, వాంకర్ శ్రీనివాస్, కార్యదర్శిగా శిరవేణి శివకుమార్, హజారి శ్రీధర్, మార్కెటింగ్ కమ్యూనికేషన్ చైర్మన్ గా నూతికట్టు గిరిధర్, పర్స దేవన్న, ఎల్సిఎఫ్ కోఆర్డినేటర్ గా బోగా ఆనంద్, సర్వీస్ చైర్పర్సన్ గా గడ్డం నర్సారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ముందుగా నూతనంగా లైన్స్ క్లబ్ సభ్యత్వం తీసుకున్న ఆరుగురు సభ్యులను సన్మానించడం జరిగింది.

# క్షేత్ర పర్యటలో ఉన్నత పాఠశాల విద్యార్థులు

**సూర్య ఏర్గట్ల**



ఏర్గట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు PMSHRI పథకంలో భాగంగా పోచంపాడు లోని TSRJC బాలి కల పాఠశాలను ఈరోజు సందర్శి ంచడం జరిగినదని పాఠశాల లోని మౌలిక వసతులను గూర్చి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ సార్ ను అడిగి తెలుసుకోవడం జరిగిందని, పాఠశాలలోని తరగతి గదులు, నీటి వసతి,గ్రంథాలయము,సైన్స్ ల్యాబ్,వంటశాలను సందర్శించి పాఠ శాలలోని కనీస వసతులు ఏ విధంగా ఉండాలో తెలుసుకోవడం పాఠ శాలకు అవసరమైన ఏర్పాట్లు గురించి తెలుసుకోవడం క్షేత్ర పర్యటన చేశామని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి తెలిపారు.క్షేత్ర పర్యటన వల్ల విద్యార్థులకు జ్ఞానాభివృద్ధి పెరుగుతుందని తెలియని ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ పర్యటనలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరోద్దీన్,ప్రసాద్,గంగాధర్, ప్రవీణ్ శర్మ, నరేష్,ఇందిర,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి నాగరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవోదయకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

**సూర్య,లింగంపేట్**





లింగంపేట్ మండలంలోని ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపికయ్యారు. మంగళవారం రాత్రి నవోదయ పరీక్ష పలితాలు వెల్లడయ్యాయి. అందులో లింగంపేట మండల కేంద్రానికి చెందిన సూర్ణ విరాట్ యాదవ్ మర్కల్ ఆక్స్ ఫోర్డ్ పాఠశాలలో చదువుతు నిజాంసాగర్ లోని నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు.శెట్టిపల్లి గ్రామానికి చెందిన అట్టెం మనోజ్ యాదవ్ నవోదయ పాఠశాలలకు ఎంపికయ్యారు.నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సాయిరాం, శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు.మార్కల్ ఆక్స్ ఫోర్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థి సూర్న విరాట్ యాదవ్ ను అభినందించారు.

# నవోదయలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

**సూర్య,బీర్కూర్**



మంగళవారం విడుదల చేసిన నవోదయ ఫలితాలలో బీర్కూర్ సన్ రైజ్ పాఠశాల విద్యార్థులు ఏనుగుపట్ల ధనశ్రీ , సమీక్ష ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ మల్లెల రాజశేఖర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఇఓ వెంకన్న చేతుల మీదుగా విద్యార్థులకు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సల్మాన్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతు మాజీ సర్పంచ్ మృతి

## -మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**



మాజీ సర్పంచ్ కంపే రాజయ్య పార్థివ దేహానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పూల మాలవేసి నివాళులర్పించారు. లింగం పేట మండలంలోని మాల పాటి గ్రామ మాజీ సర్పంచ్ కంపే ఆశయ్య 40 అనే బిఆర్ఎస్ కార్యకర్త చికిత్స పొందుతు బుధవారం మృతి చెందారు.ఈ నెల 25 న తన అవసరాలు రిత్యా ఎల్లారెడ్డి బయలుదేరారు పనులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో శివపూర్ గ్రామ సమీపంలో బైక్ ను గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో కంపే ఆశయ్య తీవ్ర గాయాలు కావడంతో ఆయనను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు నిర్వహిం చారు.చికిత్స పొందుతు ఉదయం మరణించారని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాలపాటి గ్రామానికి చేరుకొని తీవ్ర దిగ్భ్రాంతి చెందారు.ఆశయ్య శవయాత్రలో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు.బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ,తానున్నానని భరోసా ఇచ్చారు. శవయాత్రలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దివిటి రమేష్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఈఓ ఉద్యోగ విరమణ మహోత్సవం

- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు చేతులమీదుగా సన్మాన కార్యక్రమం
-శాలువాతో సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్
- నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థినులు



**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘ వులు ఫంక్షన్ హాల్ లో బుధవారం ఎల్లారెడ్డి ఎంఈఓ ఏ వెంకటేశం ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందు గా విద్యార్థినిలు నిత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు హాజరై మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో పాలన పరంగా ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి ఎంఈఓ వెంకటేశం అని అన్నారు. ఆయన అంచలంచలుగా ఎదిగి ఎంఈఓ స్థాయి వరకు చేరారు విద్య శాఖకు అనేక సేవలు అందించారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పదవి విరమణ చేసిన విద్యాధికారి వెంకటేశంకు శాలువాతో సన్మానం చేశారు అనంతరం మాట్లాడారు ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ఆయనకు ఉన్నదని,విధి నిర్వహణలో ఆయన చేసిన మంచి పనులు ఆయనకు గొప్ప గుర్తింపుని తెచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యెగుల నర్సింలు, మత్తమాల ప్రశాంత్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఆర్డీవో మన్నె ప్రభాకర్,పలువురు ప్రభుత్వ అధికారులు, పలువురు వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు సన్నిహితులు పలు పార్టీల నాయకులు, భరసా పట్టణ అధక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా, మైనారిటీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయం వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు

**సూర్య,నాగిరెడ్డిపేట్,**

ఉగాది పండగ సందర్భంగా మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం ఎదుట బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో హైమాస్ లైట్లను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. నల్ల పోచమ్మ ఆలయం వద్ద హైమాస్ లైట్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి హైమాస్ లైట్లను మంజూరు



చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు. దీంతో బుధవారం సాయంత్రం హైమాస్ లైట్లను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లు నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, గ్రామ అధ్యక్షుడు శేఖర్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఇమామ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, నాయకులు,ఫారూఖ్, షాహిద్ పాషా, సంతోష్, సన్నీ, ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, కిరణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి జయరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్కో రాష్ట్రస్థాయి సదస్సుకు కుకునూరు వాసి

**సూర్య వేల్పూర్**

ఇఫ్కో సంస్థ హైదరాబాదు లోని అబౌట్ ఇంటర్నేషనల్ హోటల్లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సదస్సుకు కుకునూరు వాసి ర్యాడ నరసయ్య ఎంపిక కావడం




హర్షనీయమని కుకునూరు వాసులు అన్నారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో సంస్థ చైర్మన్ మార గంగారెడ్డి నిజాంబాద్ జిల్లా ఇఫ్కో సంస్థ మేనేజర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో కుకునూరు వాసి నరసయ్య నానో యూరియా, నానో డిఏపి వాడకం వల్ల కలిగే లాభాలను గురించి ప్రసంగించి మనలను పొందారు. ఇట్టి రాష్ట్రస్థాయిలో ఎంపికైన ముగ్గురిలో తాను ఒకటి కావడం తనకు మాట్లాడే అవకాశం రావడం చాలా సంతోషించేదగ్గ విషయమని అన్నారు. అధిక ఎరువులు వాడటం వల్ల పంటలు ఏ విధంగా నష్టపోతున్నాయో తెలియజేసే అవకాశం లభించిందన్నారు. సదస్సు కు రాష్ట్రస్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలో ఉన్న అధికారులు పాల్గొని రైతుల యొక్క ఎరువుల వాడక విధానాన్ని వివరించినట్లు ఆయన తెలిపారు.

## ఇఫ్తార్ విందులతో స్నేహభావం పెంపొందుతుంది:తహశీల్దార్

**సూర్య మాక్లూర్**

ఇఫ్తార్ విందుతో స్నేహభావం పెంపొందు తుందని మాక్లూర్ తహశీల్దార్ ఆకుల శేఖర్ అన్నారు.బుధవారం మాక్లూర్ ఉర్దూ మీడియం పాఠశాలలో రాష్ట్ర



ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తహశీల్దార్ ఆకుల శేఖర్ మాట్లాడుతూ అల్ల దయతో అందరూ సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో చైర్మెన్ అశోక్,యూత్ అధ్యక్షుడు వినోద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ, ఆరిఫ్,కాంగ్రెస్ నాయకులు,ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమ్మాయిల భద్రత పై అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డిలో ఐదో రోజు ఎన్ఎస్ఎస్ ఒకటి, రెండు, మూడు యూనిట్ల ఆధ్వర్యంలో ఫ్రూట్స్ గార్డెన్ ను శు భ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా



జిల్లా ఎస్పీ గారి ఆదేశానుసారం, కామారెడ్డి పోలీస్ కళాబృందం తరపున హాజరైన కానిస్టేబుల్ ఎం ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, యువత మత్తు బారిన పడొద్దని తెలిపారు. షీ టీమ్ ప్రతినిధి కానిస్టేబుల్ పి సౌజన్య మాట్లాడుతూ, యువకులు అమ్మాయిల వెంట తిరిగి భవిష్యత్ ను అంధకారం చేసుకోరాదని తెల్పుతూ, చట్టాలపట్ల అవగాహన కల్పించారు .కానిస్టేబుల్ కె భూమయ్య మాట్లాడుతూ, గుర్తు తెలియని ఫోన్ లింక్ లను అనవసరంగా ఓపెన్ చేసి ఇబ్బందులకు గురి కారాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పి రాజ గంభీర్ రావు, డాక్టర్ జి చెంద్రశేఖర్ గౌడ్ , బి శారద, హెడ్ కానిస్టేబుల్ యు శేషారావు , వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ న్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బుధవారం రోజున న్యూ ఢిల్లీ లో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసిసీ తెలంగాణ ఇంచార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ గారితో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్



శ్రీనివాస్ రావ్ గుప్తా బుధవారం నాడుముఖాముఖి సమావేశం లో పాల్గొని పార్టీ స్థితిగతుల పై చర్చించి పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపు కు కృశి చేయాలని మీనాక్షి నటరాజన్ గారు తెలిపారు లిజై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ లిముఖ్యవుద్దేశన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామంలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విజయవంతం చేసి ప్రజలకు వివరించాలని తెలిపారు గజ్వేల్ మాజీ శాసనసభ్యులు సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి , భద్రాచలం మాజీ శాసనసభ్యులు భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొడెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి జాలరి మృతి

**సూర్య- నవీపేట్**



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మిట్టాపూర్ గ్రామానికి చెందిన మేకల లక్ష్మన్న (49) మంగళవారం ఉదయం గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గోదావరి నది వద్దకు వెళ్లి చూడగా నది ఒడ్డున బట్టలు, చెప్పులు మరియు సెల్ ఫోన్ కనిపించడంతో చుట్టుపక్కల వెతికిన లక్ష్మన్న కనిపించలేదు చీకటి పడటంతో బుధవారం ఉదయం వెళ్లి చూడగా గోదావరి నదిలో శవం కనిపించింది కుటుంబ సభ్యులు ఆ మృతదేహం లక్ష్మన్నదిగా గుర్తించారు. మృతుడి భార్య మేకల పోసాని ఫిర్యాదు మేరకు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మండల పరిషత్ అధికారి

**సూర్య,బీర్కూర్.**

బీర్కూర్ మండల కేంద్రంలోని బరంగేడిగి గ్రామంలో సిసి రోడ్డు పనులను మండల పరిషత్ అధికారి భానుప్రకాష్, ఎంపీ ఓ మెహబూబ్ బుధవారం రోజు పరిశీలించారు. భాను ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులు ద్వారా 30 లక్షలతో రోడ్డు నిర్మిస్తున్నారని పనులు నాణ్యతగా చేపట్టాలని గుత్తేదారుడు కి వివరించాడు. ఆయన వెంట గోపీనాథ్, కార్యదర్శి గురునాథ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గొండ్ల శ్రీనివాస్, గొండ్ల రాజు తదితరులు ఉన్నారు.

## 390/3 సీజ్ అయిన భూమిలో ఎల్ఆర్ఎస్ తీసుకోకూడదు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 390/3 (2.5 ఎకరాల ) భూమి పై ఎల్ఆర్ఎస్ తీసుకోకూడదని తహసిల్దార్ గజానన్ కు బుధవారం



దాసరి నరేష్ కుమార్ ఫిర్యాదు చేయడం జరిగింది. 2014 సంవత్సరం నుండి ఆ భూమి సీజ్ చేయడం జరిగిందని , గ్రామంలో చాలాసార్లు చాలామంది ఈ భూమిపై ఎన్నో ఫిర్యాదులు చేయడం జరిగిందని తెలిపారు. దయచేసి ఈ భూమిపై విచారణ జరిపి ప్రభుత్వ ఆసుపత్రికి ఉపయోగపడేలా చేయాలని కోరారు. ఈ విషయంపై తహసిల్దార్ గజానన్ సానుకూలంగా స్పందించడం జరిగింది.

## సొసైటీలోని లబ్ధిదారుల పేర్ల అవకతవకలను సరిచేయాలి

**సూర్య రెంజల్**

నీలా ప్రాథమిక సహకార సొసైటీ పరిధిలో ఉన్న రైతుల పేర్ల అవకత వకలను సరిచేయాలని సభ్యులు తీర్మానం చేపట్టారు. బుధవారం




సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్ అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. సొసైటీ పరిధిలో ఉన్నటువంటి రైతుల పేర్లలో అవకతవకలు ఉన్నాయని వాటిని వెంటనే సరి చేయాలని సభ్యులు తీర్మానం చేపట్టారు.వరి ధాన్యం విక్రయించుకునేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. రైతులకు రుణమాఫీ మరియు బోనస్ కూడా ప్రభుత్వం అందించాలంటూ రైతులు సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాందాస్, పాలకవర్గ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం వేలంపాట

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్లో టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహణం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ గుండప్ప బుధవారం ప్రకటనలో తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 29 న శనివారం ఉదయం 11 గంటలకు వేలంపాట ప్రారంభం కానున్నట్లు ప్రకటనలు తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా 25 శాతం ఈఎండి చెల్లించాలన్నారు. వాహణం వేలం పాటలో పాల్గొనే వారు రుసుము చెల్లించిన వారు మాత్రమే పాల్గొనాలని ప్రకటనలో స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్నవారు వేలం పాట రోజు ముందుగా కార్యాలయానికి వచ్చి సంబంధిత రుసుము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు. ద్విచక్ర వాహణాన్ని వేలం పాటలో దక్కించుకున్న వారికి వాహణానికి సంబందించిన పత్రాలను అందజేయడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ గుండప్ప ప్రకటన లో తెలియజేశారు.